



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## గుంటూరు పల్నాడు

మంగళవారం 6 మే 2025 - పేజీలు 8



### కౌలు రైతులకు అన్నదాత

# 'సుఖీభవ'సాయంపై కసరత్తు..!



కూటమి ప్రభుత్వం కవులు రైతులకు కొత్త కబురు కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేస్తారు. ఇందుకు సంబంధించి విధివిధానాలను ఖరారు చేయాలని కూటమి ప్రభుత్వం అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఈ పథకం కింద సొంత భూమి ఉన్న రైతులే కాదు, కౌలు దారులు కూడా వస్తారని ప్రభుత్వం ప్రకటించడంతో అన్నదాతల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఇక త్వరలో సుఖీభవ పథకం కింద సాయం అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో పాటు అటవీ భూముల్లో పంటను సాగుచేసిన రైతులకు కూడా ఈ పథకం వర్తించేలా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కౌలుదారులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేస్తే ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న దాదాపు ఆరు లక్షల హెక్టార్లలో పంట సాగు చేస్తున్న కౌలుదారులకు లబ్ధి చేకూరే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అయితే విధి విధానాలు ఎలా ఉంటాయో కూడా అతి త్వరలో వెల్లడి చేసే అవకాశం ఉంది. ఉదాహరణకు ఒక సర్వే నంబర్ భూమిలో యజమాని ఉండి అతను ఆ భూమిని కౌలుకు ఇచ్చినట్లయితే ఎవరికి అన్నదాత సుఖీభవ వర్తిస్తుంది అనే దానిపై తర్జనభర్జన కొనసాగుతోంది. ఒకే సర్వే సర్వే నంబరులో యజమానికి, ఆ భూమిని కౌలుకు తీసుకున్న రైతుకు అన్నదాత సుఖీభవ సాయం అందుతుందా? ఇది సాధ్యమా? దీనిపై ఖచ్చితమైన విధివిధానాలను ప్రకటించకపోతే ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా రైతుల్లో గందరగోళ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉంది. ప్రభుత్వం ఈ సాయాన్ని మూడు దఫాలుగా కౌలుదారులకు కూడా వర్తింప చేయనున్నట్లు చెబుతోంది.. ఈనెల 20వ తేదీలోగా లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని ప్రభుత్వం సంబంధిత అధికారులను ఆదేశించినట్లు సమాచారం. పీఎం కిసాన్ పథకం కింద ఇచ్చే రూ. 6 వేలతో కలిపి ఈ సాయం అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారులు, మండల తహసిల్దార్, వ్యవసాయ శాఖ అధికారులు అర్హుల జాబితాను తయారుచేస్తారు.

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో





- అటవీ భూహక్కుదారులకూ వర్తింపు
- 20 లోగా అర్హుల జాబితా సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆదేశం
- తహశీల్దార్, వ్యవసాయ శాఖ అధికారులకు జాబితా తయారు చేసే బాధ్యతలు అప్పగింత

సొంత భూమి ఉన్న రైతులే కాదు, కౌలు రైతులకూ 'అన్నదాత సుఖీభవ' పథకం కింద సాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో రైతు కుటుంబానికి 3 విడతల్లో రూ.20 వేల చొప్పున అందజేయనుంది. 'పీఎం కిసాన్' కింద ఇచ్చే రూ.6 వేలతో కలిపి ఈ మొత్తాన్ని జమ చేయనుంది. అటవీ భూములపై హక్కు కలిగిన(ఆర్ఓఎఫ్ఆర్) వారినీ అర్హులుగా గుర్తించనుంది. వ్యవసాయ, ఉద్యాన, పట్టు సహాయకులతోపాటు తహసీల్దారు, మండల వ్యవసాయాధికారి తమ పరిధిలోని రైతుల వివరాలను పరిశీలించి, ధ్రువీకరించిన అర్హుల జాబితాలను ఈ నెల 20లోగా 'అన్నదాత సుఖీభవ' వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని సూచించింది. పథకం అమలుకు సంబంధించి వ్యవసాయశాఖ తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. భర్త, భార్య, పిల్లలతో కూడిన కుటుంబం యూనిట్‌గా పథకం అమలు చేయనుంది. పిల్లలకు వివాహమైతే వారిని ప్రత్యేక యూనిట్‌గా పరిగణించి సాయం అందిస్తారు. వ్యవసాయ, ఉద్యాన, పట్టుకు సంబంధించిన పంటల సాగుదారులకూ పథకం వర్తిస్తుంది. ఆర్థికంగా ఉన్నత స్థానాల్లో ఉన్న వారికి పథకం వర్తించదు. తాజా, మాజీ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, శాసనమండలి సభ్యులు, మేయర్లు, జడ్పీ ఛైర్ పర్సన్లు తదితర రాజ్యాంగబద్ధ పదవులు నిర్వహించిన/నిర్వహించే వారు అర్హులు కాదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖలు, కార్యాలయాలు, శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థల్లో శాశ్వత ప్రాతిపదికన పనిచేసేవారికీ పథకం వర్తించదు. నెలకు రూ.10 వేలు, ఆపైన పెన్షన్ తీసుకునే వారూ అర్హులు కాదు. మల్టిటాస్కింగ్ స్టాఫ్, క్లాస్-4, గ్రూప్ డి ఉద్యోగులకు మినహాయింపు ఇచ్చారు.వైద్యులు, ఇంజినీర్లు, న్యాయవాదులు, ఛార్టర్డ్ అకౌంటెంట్లు, ఆర్కిటెక్టులు, నమోదైన ఇతర వృత్తి నిపుణులూ అర్హులు కాదు. గత సంవత్సరంలో పన్ను చెల్లించిన వారూ మిగతా 3వ పేజీలో



## బాలికల భవితకు కిశోరి వికాసం

- బాలికల కొరకు వేసవి శిక్షణా కార్యక్రమం..
- కిశోరి వికాసంపై పోస్టర్ ను విడుదల చేసిన పల్నాడు జిల్లాజిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** యుక్తవయస్సులో ఉన్న బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్‌కు కిశోరి వికాసం కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పేర్కొన్నారు. కౌమార బాలికల సాధికారిత లక్ష్యంగా జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కిశోరీ వికాశంపై గోడపత్రికను స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు ఆవిష్కరించారు. ఈనెల 2వ తేదీ నుంచి జూన్ 10 వరకు వివిధ శిక్షణా కార్యక్రమాలను యుక్తవయస్సు బాలికలకు అందిస్తున్నట్లు మిగతా 3వ పేజీలో

## శంకర విలాస్ ఆర్ఓబికి
# రేపు శంకుస్థాపన

### శంకుస్థాపన చేయనున్న కేంద్రమంత్రి పెమ్మసాని

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఈనెల 7వ తేదీ అనగా బుధవారం ఉదయం 9.30 గంటలకు శంకర్ విలాస్ ఆర్వోబి నిర్మాణానికి గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శంకుస్థాపన. చేస్తారు. ఈ మేరకు సోమవారం మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.గుంటూరు ఏ సి కళాశాల ఎదురుగా జరగబోవు ఈ శంకుస్థాపన కార్యక్రమానికి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొంటారు. కార్యక్రమంలో జజిల్లాఇంచార్జ్ మంత్రి కందుల దుర్గేష్, ఇతర రాష్ట్ర మంత్రులు, బి.సి.జానార్ధన రెడ్డి, నాదెండ్ల మనోహర్ ఎమ్మెల్యేలు గుంటూరు శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ , గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు,నగర మేయర్ కోవెలముడి రవీంద్ర బాబు, జిల్లాపరిషత్ చైర్పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు ఇతర ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు,కూటమి నేతలు, పాల్గొంటారని వెల్లడించారు.



## కారుణ్య నియామకపు ఉత్తర్వులు అందజేత

**గుంటూరు, మేజర్ న్యూస్ :** సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ శాఖలో విధులు నిర్వహిస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులు మెర్సీ గ్రేస్‌కు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా కారుణ్య నియామకపు ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజతో కలసి అందించారు. నిబంధనల మేరకు వారికి కేటాయించిన శాఖలలో డ్యూటీకి రిపోర్ట్ చేయాలని జిల్లా కలెక్టర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, డిఆర్ఓ ఎన్.ఎస్.కే.ఖాజావలి, ఆర్డిఓ శ్రీనివాస రావు జెడ్పి సిఇఓ జ్యోతిబసు, డీఆర్డిఏ, డ్వామా, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు విజయలక్ష్మీ, శంకర్, ప్రసాద్, డిపిఓ బి.వి.నాగ సాయి కుమార్, డి ఎస్ ఓ కోమలి పద్మ, ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ విజయ్ ప్రకాశ్, ఎల్ డి ఎం మహిపాల్ రెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మండుతున్న ఎండల్లో చంటి బిడ్డతో మహిళ పోరాటం

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా క్రోసూరు మండలానికి చెందిన శిరీషా పనులు నిమిత్తం గుంటూరు వెళ్లింది. అక్కడ పరిచయమైన జెట్టి బాలయేసు ప్రేమ పేరుతో ఆమెను లొంగదీసుకున్నాడు. పెళ్లి చేసుకుందామని మాయమాటలు వల్లించి శారీరకంగా వాడుకొన్నాడు. కామవాంఛ తీర్చుకొని వదిలేయడంతో లాలాపేట పోలీస్ స్టేషన్ న్ని ఆశ్రయించింది. పోలీసుల సమక్షంలో దండలు మార్చుకొని పెళ్లి చేసుకున్నారు. అప్పటి నుంచే ఆమెను మరింత వేధింపులకు గురిచేశాడు. బిడ్డ జననంపై అవమానంగా మాట్లాడాడు. డబ్బు, బంగారు నగలు తీసుకొని ఆమెను వీధిలోకి గెంటేశాడు. చంటి బిడ్డతో మండుతున్న ఎండల్లో ఆ మహిళ న్యాయం కోసం పోరాటం చేపట్టింది.

## నరసరావుపేటలో నియంత పాలన

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి,విమర్శ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గం లో నియంత పాలన కొన సాగు తుంది మండు వేసవిలో గుక్కె డు మంచినీళ్ల కోసం ఇబ్బం దులు పడుతున్న బుచ్చి పాపన పాలెం గ్రామస్తులు. బుచ్చి పాపన పాలెం గ్రామానికి మంచినీళ్లు నిలిపివేసిన అధికారులు కేవలం మాజీ శాసనసభ్యుడునైన నా సొంత గ్రామం కావడంతోనే గ్రామం పై కక్ష సాధింపులు చేస్తున్న కూటమి ప్రభుత్వం. అధికారులు స్పందించి ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పించాలి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కోరారు.

## వృత్తి నైపుణ్య శిక్షణతో ఉజ్వల భవిష్యత్తు : ఎమ్మెల్యే నసీర్

### టెక్స్ టైల్ శిక్షణ శిబిరం పరిశీలన




**గుంటూరు, మేజర్ న్యూస్ :** కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపరుచుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరులోని వసంతరాయపురంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన సమర టెక్స్ టైల్ శిక్షణ శిబిరాన్ని సోమవారం ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ టైలరింగ్ శిక్షణ తీసుకున్న మహిళలు తాము ఎంచుకున్న రంగాలలో నైపుణ్యం సాధించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత జీవనోపాధుల మెరుగుదలకు ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఇప్పటికే పీ4 సర్వే ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని చెప్పారు. వృత్తి నైపుణ్య శిక్షణ ద్వారా మహిళలు తమ కుటుంబాలకు ఆర్థిక అండగా నిలుస్తున్నారని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. టైలరింగ్ లో శిక్షణ తీసుకుంటున్న మహిళలతో ఎమ్మెల్యే కొద్దిసేపు మాట్లాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అశోక్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్ ఏర్పాటు

### జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అమల కుమారి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట, మే 5వ తేది ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ నరసరావుపేట కలెక్టరేట్ కార్యాలయంలో రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కలిసి ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యము గా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను పండిస్తున్న రైతులే స్టాల్ వద్దకు తీసుకొని వచ్చి అనేకమంది వినియోగదారులకు అందుబాటులో ఉంచడం జరిగినది. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అమల కుమారి మాట్లాడుతూ రసాయనాలతో నిండిన ఆహారం స్వీకరించడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో ఉత్పత్తి చేసిన ఆహార పదార్థాలను ప్రజలు వినియోగించడం చాలా అవసరం. ప్రకృతి వ్యవసాయాన్ని మరింతగా ప్రోత్సహించడానికి ఈ స్టాళ్లు మరియు అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినా అధికారులు అందరు ఈ ప్రకృతి వ్యవసాయ ఉత్పతులను కొనుగోలు చేసారు. ఈ సందర్భంగా, రైతులు తమ అనుభవాలను పంచుకుంటూ, ప్రకృతి వ్యవసాయానికి అద్భుతమైన ఫలితాలు రావడమే కాకుండా, భూమి ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఇది సహాయపడుతుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు మన ఆరోగ్యానికి మాత్రమే కాకుండా, భూమికి, పర్యావరణానికి కూడా మేలు చేస్తాయని వారందరూ అభిప్రాయపడ్డారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం, నరసరావుపేట. ఈ కార్యక్రమంలో నాచురల్ ఫామింగ్ అసోసియేటింగ్ యం. మేరీ, నరసరావుపేటలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు పాల్గొన్నారు.

# మద్యం దొంగలకు మొదలైన కౌంట్ డౌన్

### ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోన్న మద్యం కుంభకోణంలోని పాత్రదారులకు కౌట్ డౌన్ మొదలైందని, ఇకపై వారు తప్పించుకోలేరని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ సోమవారం. వ్యాఖ్యానించారు. మద్యం కుంభకోణంలో హైకోర్టు, సుప్రీం కోర్టు కూడా ముందస్తు బెయిలుకు నిరాకరించడంతో తాడేపల్లి ప్యాలెస్ వర్గాలు భయంతో వణికిపోతున్నాయని అన్నారు. జగన్ మాజీ పిఏ ధనుంజయ్‌రెడ్డి, పిఏ పి.కృష్ణమోహన్ రెడ్డి, అలాగే జగన్ సతీమణి భారతి ఆర్థిక వ్యవహారాలు చూసే గోవిందప్ప ఏ క్షణంలోనైనా అరెస్టు కావొచ్చునని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో మద్య నిషేధం మాటున, దొంగల ముఠా చేసిన లిక్కర్ స్కాం ముసుగు నేడు తొలగిందని, రాష్ట్రంలో జరిగిన మద్యం తయారీ, సరఫరా, విక్రయాలు అన్నింటికీ కర్త కర్మ క్రియ జగన్ రెడ్డేనని అన్నారు. తన పార్టీ వారితో నాసిరకం మద్యం తయారు చేయించి,



దాన్నే అధిక ధరకు అమ్ముతూ, ఐదేళ్లలో 35 వేల మంది పేదల ప్రాణాలు తీశాడని మండిపడ్డారు. రాష్ట్రంలో 35 లక్షలకు పైగా మందుబాబులు జగన్ కల్తీమద్యం దెబ్బతో వివిధ అనారోగ్య సమస్యలతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఆసుపత్రుల పాలైయ్యారని, జే బ్రాండ్ మద్యాన్ని అమ్మి అమాయకుల్ని పొట్టనపెట్టుకున్నారని ఆ పాపం ఇప్పుడు పండిందన్నారు. జే‌బ్రాండ్ విష మద్యం సొమ్మంతా తాడేపల్లి నివాసానికి చేరిందని, వెంటనే అధికారులు తాడేపల్లి ప్యాలెస్, బెంగుళూరు ప్యాలెస్ లను సీజ్ చేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. దశలవారీగా మద్య నిషేధం అమలు చేస్తామని 2019 ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన జగన్... అధికారంలోకి వచ్చాక మాట మార్చి మడమ తిప్పాడని... ప్రభుత్వ దుకాణాలు పెట్టించి ఊరూపేరూ లేని బ్రాండ్లను అధిక ధరలకు అమ్మించారని అన్నారు. గత ఐదేళ్లలో 'మద్యం'లో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు రూ.18,000 కోట్ల వరకూ నష్టం వాటిల్లిందని, కూలీలు, నిరుపేదలు తాగే చీప్ లిక్కర్ నుంచి కూడా వేల కోట్ల రూపాయలు కమీషన్ల రూపంలో తాడేపల్లి బ్యాచ్ దోచుకుందన్నారు. ఢిల్లీ మద్యం స్కాంముందు జగన్ మద్యం స్కాం చాలా పెద్దదని ఈ స్కాంలో జగన్ ఖచ్చితంగా జైలుకు పోవడం ఖాయమని మోహనకృష్ణ స్పష్టం చేశారు.

# మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరుకు నిర్ణయం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి మైనారిటీస్ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా జిల్లాలోని మైనారిటీస్ లబ్ధిదారులకు (ముస్లింలు, భౌద్ధులు, జైనులు, సిక్కులు మరియు పార్శికులు) ఎకనామిక్ సపోర్ట్ స్కీం (బ్యాంకబుల్ సబ్సిడీ పథకము) నాలుగు స్లాబ్ లో ఇస్తారు. మొదటి స్లాబ్ క్రింద కిరాణా షాప్, పాన్ షాప్, చికెన్, మటన్ షాప్, ఫ్రూట్స్ స్టాల్స్, కూరగాయలు అమ్మకం, ఎలక్ట్రికల్ రిపైర్స్, సైకిల్ షాప్ మొదలగు పథకాలు ఏర్పాటు చేసుకోవటానికి రూ.1.00 లక్ష బీ రెండవ స్లాబ్ క్రింద ఎ.సి. %డ% ఫ్రిడ్జ్ రిపైర్స్ వర్క్స్, ఆటోమొబైల్ స్పేర్స్ యూనిట్స్, బాటరీ సర్వీసింగ్ మరియు సేల్స్, సెల్ ఫోన్ రిపైర్స్, సేల్స్, ఫుట్ వేర్ షాప్స్ అవసరమైన మౌలిక సదుపాయాలు వర్కింగ్ కాపిటల్, ఫాషన్ డిజైన్, బ్యూటీ పార్లర్ మొదలగు పథకాలు ఏర్పాటు చేసుకొనుటకు రూ.1.00 లక్ష నుండి రూ.3.00 వరకుబీ మూడవ స్లాబ్ క్రింద ఆటోమొబైల్ రంగం, రవాణ రంగం మరియు ఫాబ్రికేషన్ తదితర యూనిట్లు ఏర్పాటు చేసుకొనుటకు రూ.3.00 నుండి రూ.5.00 లక్షల వరకు మరియు నాలుగవ స్లాబ్ క్రింద ఆటోమొబైల్ రంగం, జనరిక్ మెడికల్ దుకాణాలు , ఫిట్ నెస్ సెంటర్లు ఏర్పాటు రూ.8.00 లక్షల వరకు ఋణ సదుపాయం కల్పిస్తారు. బ్యాంకుల ద్వారా సబ్సిడీ ఋణముల కొరకు ఆన్ లైన్ ద్వారా అర్హులైన మైనారిటి అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరడమైనది.

**అర్హతలు :**

మైనారిటీస్ వర్గాలకు (ముస్లింలు, భౌద్ధులు, జైనులు, సిక్కులు మరియు పార్శికులు) చెందిన వారై ఉండాలి. అభ్యర్థి వయస్సు 21 -55 సంవత్సరముల లోపు ఉండాలి.

అభ్యర్థి వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాలకు రూ.1,50,000/- మరియు పట్టణ ప్రాంతాలకు రూ.2,00,000/- లలోపు ఉండాలి.

తెల్ల రేషన్ కార్డు (కుటుంబములో ఒకరికి మాత్రమే), ఆధార్ కార్డు తప్పనిసరి.

మొత్తం లక్ష్యంలో 33.1/3% మహిళలకు కేటాయించబడింది.

అభ్యర్థి పాస్ పోర్ట్ సైజు ఫోటో -1.

రవాణ పథకము క్రింద దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా జతపరచవలెను.

గుంటూరు జిల్లా నందు అర్హత మరియు ఆశక్తి గల మైనారిటీస్ అభ్యర్థులు తమ దరఖాస్తులను 25-05-2025 లోపు ఆన్ లైన్ apobmms.apcfss.in నందు నమోదు చేసికొని సంబంధిత సర్టిఫికేట్లు జతపరచి సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి / మునిసిపల్ కమీషనర్ కు సమర్పించవలెనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్సు కార్పొరేషన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, శ్రీ షేక్ రోషన్ జమీర్ బాషా ఒక ప్రకటనలో కోరినారు. మరిన్ని వివరాలకు ఆఫీస్ పనివేళల యందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్సు కార్పొరేషన్, నగరంపాలెం, గుంటూరు వారిని మరియు 9849901142, 9652960367 సంప్రదించాలని కోరారు.

# జనసేన పురోభివృద్ధికి సతీష్ సేవలు సాటిలేనివి : అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు

**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:** జనసేన పార్టీ స్థాపించిన సమయంలో పార్టీ పురోభివృద్ధికి సోమే సతీష్ (లండన్ సతీష్) చేసిన సేవలు పార్టీ లేని వాళ్ళు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు కొనియాడారు. సోమవారం ఉదయం స్థానిక అమరావతి రోడ్డు లోని ప్రియా గార్డెన్స్ లో నిర్వహించిన జనసేన నేత సోమే సతీష్ దశదిన కర్మ సందర్భంగా ఏర్పాటుచేసిన సంతాప సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నగర కార్యదర్శి గాదె లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. గాదే తన



ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రజారాజ్యం పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడే విదేశాలలో ఉన్నత ఉద్యోగాన్ని వదిలి పార్టీ అభివృద్ధి కోసం పాటుబడిన వ్యక్తి సతీష్ అన్నారు. వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచారం మాట్లాడుతూ బాల్య మిత్రుడు జనసేన నేతగా సతీష్ తో ఉన్న అనుబంధాన్ని వివరించారు. నిస్వార్థ సేవకు నిలువుటద్దం ప్రశంసించారు. గాదె లక్ష్మణరావు మాట్లాడుతూ చిరంజీవి అభిమానిగా, ప్రజారాజ్యం నేతగా సతీష్ చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. తొలిత సతీష్ చిత్రపటానికి జనసేన నేతలు,చిరంజీవి అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు,కార్యకర్తలు, చిరంజీవి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమం : మంత్రి లోకేష్

**తాడేపల్లి, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సోమవారం ఉండవల్లి లోని తన నివాసంలో 61వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. తమ సమస్యలు విన్నవించేందుకు వివిధ జిల్లాల నుంచి పెద్దఎత్తున సామాన్యులు ఉండవల్లి నివాసానికి తరలివచ్చి మంత్రి లోకేష్ ను కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఆయా విన్నపాలను పరిశీలించి త్వరితగతిన పరిష్కారానికి




కృషిచేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. పలు అర్జీలపై అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

**గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోరూ...**

రాష్ట్రంలో గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడంతో పాటు సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. గ్రంథాలయాలు నిరాదరణకు గురయ్యాయని, పుస్తకాల కొనుగోళ్లు నిలిచిపోయాయని, నిర్వహణ సక్రమంగా లేదని, విద్యాసంస్థల్లోనూ గ్రంథాలయాల నిర్వహణ నామమాత్రంగా ఉందని మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

- విద్యాశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం
- మే 19 నుండి 30 వరకు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు




**గుంటూరు, మేజర్ న్యూస్ :** మే 12 వ తేది నుండి 20 వ తేది వరకు జరిగే ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో మే 12 వ తేది నుండి 20 వ తేది వరకు జరిగే ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై కో ఆర్డినేషన్ సమావేశం జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, రీజనల్ ఇంటర్మీడియట్ అధికారి జుబేర్, డిఇఓ రేణుక లతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వరాదని, పరీక్షలు వ్రాసే విద్యార్ధులకు అన్ని సౌకర్యాలు ఉండేటట్లు చూడాలన్నారు. పరీక్షలల్లో ఎలాంటి మాస్ కాంపీయింగ్ జరగకుండా అన్ని పకడ్బంధీ చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ మొదటి ఏడాది సప్లమెంటరీ పరీక్షలకు జనరల్, ఒకేషనల్ కోర్సులకు 23,279 మంది విద్యార్థులు, అలాగే ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం సప్లమెంటరీ పరీక్షలకు జనరల్, ఒకేషనల్ కోర్సులకు 3,883 మంది విద్యార్ధులు హాజరు అవుతున్నందున ఆ మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేపట్టాలన్నారు. ప్రశ్నా పత్రాలను జాగ్రత్త పరచడంలో గాని , పరీక్ష తేదీలలో వాటిని పరీక్షా కేంద్రాలకు పంపిణీలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. విద్యార్ధులు పరీక్షలకు హాజరయ్యే కేంద్రాలకు ఆర్టీసి అధికారులు బస్సులను అందుబాటులో వుంచాలన్నారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఏర్పాటు చేయడంతో పాటు ఏఎన్ఎం లకు కూడా అందుబాటులో వుంచాలన్నారు. పరీక్షా కేంద్రాలల్లో నిరంతర విద్యుచ్ఛక్తి వుండేటట్లు ముందస్తు ఏర్పాట్లు చూడాలన్నారు. విద్యార్ధులకు త్రాగేందుకు మంచి నీరు అందుబాటులో వుంచి పరిసరాలు శుభ్రంగా వుండేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, డిఆర్ఓ ఎన్.ఎస్.కే.ఖాజావలి, ఆర్డిఓ శ్రీనివాస రావు, డీఆర్డిఏ, డ్వామా, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు విజయలక్ష్మీ, శంకర్, ప్రసాద్, డిపిఓ బి.వి.నాగ సాయి కుమార్, డి ఎస్ ఓ కోమలి పద్మ, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ విజయ్ ప్రకాశ్, ఎల్డి ఎం.మహిపాల్ రెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వండి : కమిషనర్



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్**

గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే దయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న అర్జీల శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో దయల్ యువర్ కమిషనర్, కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు. పిజిఆర్ఎస్ లో మేయర్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత దయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 23 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. దయల్ యువర్ కమిషనర్ కి అందిన అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని మేయర్, కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలని, ఆయా అర్జీలను ర్యాండమ్‌గా క్షేత్ర స్థాయి పరిశీలన చేస్తామన్నారు. అర్జీలు బియండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు అర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, రోడ్ల ఆక్రమణ వంటి సమస్యల పరిష్కారం కోసం ప్రజలు జిఎంసి కార్యాలయానికి వస్తున్నారని, అవి స్థానికంగానే పరిష్కారం చేయాలన్నారు. ప్రజల నుండి అందే అర్జీలు, ఫిర్యాదుల నమోదుకి ప్రతి విభాగంలో ప్రత్యేకంగా రిజిస్టర్ ఏర్పాటు చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కు 33 ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 20, ఇంజినీరింగ్ విభాగం 4, రెవెన్యూ విభాగం 7, ప్రజారోగ్య విభాగం 1, అకౌంట్స్ విభాగానికి సంబందించి 1 ఫిర్యాదు అందాయని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాస రావు, సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిపి రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం



**ఏపీటీఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షుడు కె.బసవలింగారావు**

గుంటూరు మేజర్ న్యూస్ : జీఓ 117అమలుకు పూర్వ స్థితిలో ఉన్నట్లు పాఠశాల విద్యారం గాన్ని పునరుద్దరించాలని ఏపీటీఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పాఠశాల విద్యారంగంలో ప్రభుత్వం అవలంభిస్తున్న అసంబద్ధ విధానాలకు వ్యతిరేకంగా ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో గుంటూరు పశ్చిమ తాలూకా కేంద్రం వద్ద ఏపీటీఎఫ్ గుంటూరు జోన్ కన్వీనర్ పి.నాగశివన్నారాయణ అధ్యక్షత న ఉపాధ్యాయుల నిరసన ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శన లో ముఖ్య అథితిగా పాల్గొన్న ఏపీటీఎఫ్ గుంటూరు జిల్లా శాఖ అధ్యక్షుడు కె.బసవలింగారావు మాట్లాడుతూ సంస్కరణల పేరుతో గత ప్రభుత్వం3,4,5 తరగతులను సమీప ఉన్నత పాఠశాలల్లో చేర్చి విద్యారంగాన్ని ధ్వంసం చేస్తే నేటి ప్రభుత్వం జీఓ 117 రద్దు చేసి ఉన్నత పాఠశాలలనుండి 3,4,5 తరగతులు వెనక్కి తీసుకువస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోగా నేడు అదనంగా 1,2 తరగతులు కూడా ఉన్నత పాఠశాలలోకి కలపడం మోసం చేయడమేనన్నారు.గత ప్రభుత్వం 6 రకాల పాఠశాలలను ఏర్పాటు చేస్తే నేటి కూటమి ప్రభుత్వం 9 రకాల పాఠశాలలను ఏర్పాటుకు పూనుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఏపీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు,జిల్లాజేఏసీ చైర్మన్, ఘంటసాల శ్రీనివాసరావు, ఏపీటీఎఫ్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి మహుమ్మద్ ఖాలీద్ మాట్లాడుతూ 12వ పీఆర్సీ కమిషన్ నియమించి,కరువు భత్యం 30%ప్రకటించాలని డిమాండ్ చేశారు, పెండింగ్ డి.ఎలు ప్రకటించి, మొత్తం బకాయిలను విడుదల చేయాలన్నారు. నిరసన ప్రదర్శన అనంతరం డిప్యూటీ తహశీల్దార్ కి మెమోరాండం సమర్పించారు. నిరసన ప్రదర్శనలో ఏపీ ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎమ్ ఎన్ మూర్తి,ఏపీటీఎఫ్ జిల్లా నాయకులు ఎస్ ఎస్ ఎన్ మూర్తి, లక్ష్మీనారాయణ, కె.రమేష్, దాస్, రమాదేవి, వెంకటేశ్వర్లు, జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, కిషోర్ షా భారతి, విజయశ్రీ, భాస్కర్, కుటుంబరావు, బాలరాజు, సుబ్బారావు, జహంగీర్ తదితరులుతో పాటు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నగరాభివృద్ధికి పటిష్టంగా పనులు చేపట్టాలి

**కమిషనర్ తో భేటీ అయిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు నగరాభివృద్ధికి మరింత కట్టుదిట్టంగా పనులు చేపట్టాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సోమవారం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లో కమిషనర్ పులి శ్రీనివాసులుతో ఎమ్మెల్యే నసీర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గుంటూరు నగరంలో శానిటేషన్, రోడ్లు అన్న క్యాంటీన్లు వంటి వివిధ పనులపై చర్చించారు. కొన్ని రోజులుగా వార్డుల పర్యటనకు వెళ్ళినప్పుడు ఎమ్మెల్యే నసీర్ కు ఎదురైన శానిటేషన్, మంచినీటి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. శానిటేషన్, మంచినీటి సరఫరా వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ఆటోనగర్ లో అన్న క్యాంటీన్ల ఏర్పాటు అవసరం ఉందని, దీనిపై ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. శంకర్ విలాస్ బ్రిడ్జి శంకుస్థాపన అనంతరం ఏర్పడే ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలన్నారు. నగరంలోని పట్నం బజార్, మాయాబజార్, ఆటోనగర్ ప్రాంతాల్లో సులభ్ కాంప్లెక్స్ ల ఏర్పాటు అవసరం ఉందని, దీనిపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించిన అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని కమిషనర్ తెలిపారు.

## కౌలు రైతులకు అన్నదాత ‘సుఖీభవ’సాయంపై కసరత్తు..!

(మొదటి పేజీ తరువాయి)

పథక ప్రయోజనాలు అందుకోలేరు. వ్యవసాయ భూముల్ని వ్యవసాయేతర భూములుగా మార్చినా పథకం వర్తించదు.

**సంతృప్తికర స్థాయిలో ‘పీఎం కిసాన్’**

‘పీఎం కిసాన్’నూ సంతృప్తికర స్థాయిలో అమలు చేసేందుకు వీలుగా జాబితాలను నవీకరించాలని కేంద్రం ఆదేశించింది. మే ఆఖరులోగా ఈ జాబితాలనూ సిద్ధం చేయనున్నారు. చనిపోయిన వారి పేర్ల తొలగింపు, భూ రికార్డులకు అనుగుణంగా లబ్ధిదారుల నమోదు, రైతుల ఐడీ నంబర్లు, పెండింగ్‌లో ఉన్న ఆధార్, ఈకేవైసీ వివరాలు సరిదిద్దాలి. గిరిజనశాఖతో సమన్వయం చేసుకుంటూ అటవీ హక్కుల చట్టం, ఆదివాసీ గిరిజనుల(పీవీటీజీ)కు సంబంధించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించింది.

## బాలికల భవితకు కిశోరి వికాసం

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ పేర్కొన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ శాఖలను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో ఈ ప్రత్యేక సమ్మర్ క్యాంపెయిన్ గ్రామ, వార్డు స్థాయిలో కిశోరీ బాలికల సాధికారత కొరకు ఆరు అంశాలను చర్చిస్తూ ముందుకు సాగే విధంగా పుస్తకాలను రూపొందించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా యుక్తవయస్సు బాలికలకు విద్య ప్రాముఖ్యత, సంపూర్ణ ఆరోగ్యం, రుతుపరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, ఉన్నత విద్య, కెరీర్ మార్గదర్శనమన్నారు.

## ఇళ్ల నుండి నూరు శాతం చెత్త సేకరించాలి

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య కార్మికులు పిన్ పాయింట్ ప్రోగ్రాం మేరకు ఇళ్ల నుండి నూరు శాతం చెత్త సేకరణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం కమిషనర్ బ్రాడీపేట, అశోక్ నగర్, అమరావతి రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల పై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్య విభాగ కార్మికులు తమకు కేటాయించిన ఇళ్ల నుండి నూరు శాతం చెత్త సేకరణ చేయడం ద్వారా ప్రజలు రోడ్ల మీద, కాల్వల్లో వ్యర్ధాలు వేయడం తగ్గుతుందన్నారు. కార్మికులు, కార్యదర్శులు ప్రతి రోజు చెత్త సేకరణకు వెళ్లే సమయాన్ని ప్రజలకు తెలియచేయాలన్నారు. లాడ్జి సెంటర్ హెచ్ఎల్ఆర్ నుండి బ్రాడీపేట వెళ్లే రోడ్ లో కొందరు రాత్రి సమయంలో చెత్త వేస్తున్నారని, ప్రజారోగ్య సిబ్బంది వారిని గుర్తించి, అపరాధ రుసుం విధించాలని ఆదేశించారు. అలాగే హెచ్ఎల్ఆర్ నుండి ప్రజలు నీరు పట్టుకునే ట్యాప్ దగ్గర అశుభ్రంగా ఉండడం గమనించి వెంటనే శుభ్రం చేయించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఏసిపి రెహ్మాన్, బయాలజిస్ట్ రామారావు, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సామాజిక శాస్త్రవేత్త సోషలిస్టు విప్లవకారుడు కార్ల్ మార్క్స్ జయంతి వేడుకలు

మంగళగిరి,మేజర్ న్యూస్: సామాజిక శాస్త్రవేత్త సోషల్ లిస్ట్ విప్లవకారుడు కారల్ మార్క్స్ 207 వ జయంతిని సోమవారం మంగళగిరి పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్ల్ మార్క్స్ చిత్రపటానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ మార్క్స్ యొక్క సిద్ధాంతా భారతదేశంలో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ లో భూ సంస్కరణ ఉద్యమాలకు ప్రేరణగా మారాయని అన్నారు. మార్క్స్ జీవనం సిద్ధాంతాలు ప్రపంచవ్యాప్తంగా సోషలిజం కమ్యూనిజం ఉద్యమాలకు పునాదిగా మారాయని తెలిపారు. మార్క్స్ సోషలిజం, కమ్యూనిజం సిద్ధాంతాలపై ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపించారని, అంతర్జాతీయ సమైక్యతను స్థాపించడం ద్వారా కార్మిక ఉద్యమానికి పునాది వేశారన్నారు. సోషలిస్ట్ సమ సమాజ స్థాపన కోసం మార్క్స్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు,నందం బ్రహ్మేశ్వరరావు,



అన్నవరపు ప్రభాకర్, గోహర్ జానీ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, ఏఐటీయూసీ నియోజక వర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కారల్ మార్క్స్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

▶▶ సీపీఐ నాయకులు కంచర్ల కాశయ్య



**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

కార్మిక సంక్షేమమే ధ్యేయంగా పోరాడిన కారల్ మార్క్స్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తాడేపల్లి సీపీఐ కార్యదర్శి కంచర్ల కాశయ్య అన్నారు. కారల్ మార్క్స్ 207వ జయంతి సందర్భంగా సోమ వారం తాడేపల్లి సీపీఐ కార్యాలయంలో నేతలు మార్క్స్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్ర మంలో సీపీఐ నాయకులు కంచర్ల కాశయ్య మాట్లాడుతూ... ప్రపంచ కార్మికులను ఏకం చేయాలన్న మార్క్స్ లక్ష్యానికి అనుగుణంగా తమ పార్టీ పని చేస్తుందన్నారు. కార్మికుల కోసం, వారి సమస్యల పరిష్కారానికి పోరాడిన కారల్ మార్క్స్ మాటలను, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుతామన్నారు. కష్టజీవులు కోరుకునే సమాజం కోసం మార్క్స్ సిద్ధాంతాలకు అనుగుణంగా సిపిఐ పార్టీ ముందుకు సాగుతుంద న్నారు. మార్క్సిజం, లెనినిజం వర్ధిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తుడిమెల్ల వెంకటయ్య, మాని కొండ డాంగే, షేక్ భాషా, ప్రసాద్, శీలం శ్యామ్, లక్ష్మణ, లక్ష్మీ తిరుపతమ్మ హారిక శ్రీ, నికిత తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా రూ.35000 కనీస వేతనం డిమాండ్

నరసరావుపేట, మేజర్ న్యూస్: రూ 35000 కనీస వేతనం డిమాండ్ చేస్తూ ఎఐటియుసి జాతీయ పోరాటం ప్రారంభం. ఈరోజు ఏఐటియుసి ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 5వ తేదీన పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా ఉద్దేశించి మాట్లాడుతున్న ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు ఆయన మాట్లాడుతూ 2024 నవంబర్ 7, 8 తేదీల లో బెంగళూరులో కనీస వేత నాల సమస్యపై వర్క్ షాప్ జరిగింది. ఈ వర్క్ షాప్ ను ఏఐటియుసి నిర్వహించింది. నిత్యం పెరుగుతున్న ధరలు, నలుగురు సభ్యు లు గల కుటుంబ అవసరా లు, కార్మికులకు గౌరవప్రద మైనజీవితం, తదితర విష అంశాలన్నిటినీ పరిగణన లోకి తీసుకుని, కనీస వేత నం రూ 35000 ఉండాల ని బెంగళూరులో జరిగిన వర్క్ షాప్ నిర్ణయించింది. 2025 ఫిబ్రవరి 12వ తేదీ గోవాలో జరిగిన ఏఐటియుసి వర్కింగ్ కమిటీ కనీస వేతనా ల సమస్యపై తీవ్రంగా చర్చిం చింది. సుదీర్ఘ చర్చల అనం తరం, బెంగళూరు వర్క్ షాప్ సిఫారసుచేసిన విధంగా, నెల కు రూ 35000 కనీస వేతన డిమాండ్ కు ఆమోదముద్ర వేసింది. 2025 మే 5వ తేదీన “ కనీస వేతనాలపై జాతీయ కోర్కెల దినం నిర్వహించాలని ఏఐటీయూసీ గోవా వర్కింగ్ కమిటీ పిలుపునిచ్చింది. మే 5వ తేదీ కారల్ మార్క్స్ జయంతి కూడా కావడంతో, ఏఐటీయూసీ యొక్క ఈ పిలుపుకు ప్రత్యేక ప్రాముఖ్య త ఏర్పడింది.మే 5వతేదీ జాతీయ కోర్కెల దినం ఉద్యమానికి కనీస వేత నాల పరిధిలోకి వచ్చే కార్మికు లు ఉద్యోగులు అందరినీసమీ కరించా కాంట్రాక్టు, ఔట్సో ర్సింగ్ తదితర పద్ధతులపై పని చేస్తున్న కార్మికులందరినీ సమీకరించాలి. కనీస వేతనం రూ 35000 డిమాండ్ చేస్తే, త్వరలో ప్రక టించనున్న 8వ పి ఆర్ సి ద్వారా ఎంతో కొంత మెరుగు దల సాధించగలం.గతంలో కూడా ఎప్పుడూ అదే జరిగింది.డిమాండ్స్ లో, రూ 35000 కనీస వేతనంతో పాటు, రాష్ట్రంలో




కనీస వేతనాల బోర్డును తక్షణమే నియమిం చాలని, సంవత్సరాల తర బడి బకాయిపడి ఉన్న వేత నాలను తక్షణమే కార్మికులకు చెల్లించాలని, ప్రతి నెల క్రమం తప్పకుండా, ఒకటో తేదీనే వేతనాలు చెల్లించాలని డిమాండ్స్ అమలు చేయాలినుకార్మిక శాఖ ఎన్ఫోర్స్మెంట్ యంత్రాంగాన్ని పటిష్టవంతం గావించి, ప్రతి నెలా క్రమం తప్పకుండా, నిర్ణీత తేదీనే, వేతనాల బట్వాడాకు భరోసా కల్పించాలి.వేతనాలకు సంబంధించి, మే 5వ తేదీన కనీస వేత నాల కిందకు వచ్చే కార్మికుల ను వేలాది మందిని సమీకరి ద్దాం. ఎంతో కొంత మెరుగుద లను సాధిద్దాం. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య వైదన వెంకట్ సిహెచ్ సత్యనారాయణ రాజు దాసరి వరహాలు ప్రసన్న కుమారు గిరి శివ వెంకట్ రెడ్డి డేవిడ్ దీనమ్మఅనిల్ రాజా నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కారల్ మార్క్స్ జయంతి వేడుకలు



**పెదకాకాని, మేజర్ న్యూస్ :-**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ 207 వ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివా ళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ కారల్ మార్క్స్ పెట్టుబడిదారీ వ్యవస్థకి భిన్నమైన రీతిలో క్యాపిటల్ గ్రంధాన్ని రచించి ప్రపంచానికి అందించిన మహా వ్యక్తని అన్నారు. ప్రపంచ దేశాలు ఆ గ్రంథాన్ని ఆచరిస్తూ ఆమోదయోగ్యమని తెలియజేస్తున్నాయన్నారు. కారల్ మార్క్స్ సమ సమాజ స్థాపన కోసం,సోషలిస్ట్ వ్యవస్థ కోసం, అంతిమంగ కార్మిక శ్రేయో రాజ్యం కోసం, ప్రపంచ తాడిత పీడిత ప్రజల జీవితాలలో మార్పు కోసం తపించాడన్నారు.ప్రకృతి వనరుల పై దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరి భూమి పై అందరికీ సమానంగా హక్కు ఉందని శతాబ్దాల నాడే తెలియజేసిన మహా గనుడని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ పొన్నూరు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కేతినేని ఆగస్టీన్, దర్శి లింగారావు, రామిశెట్టి శ్రీనివాసరావు, హుస్సేన్,పి శ్రీనివాసరావు, బొట్టు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ నేత షేక్ సత్తార్ అంత్యక్రియలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

**నరసరావుపేట మేజర్ న్యూస్:**

నర్సరావుపేట పట్టణంలోని వెంగళరెడ్డి కాలనీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, 8వ వార్డు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ షేక్ సత్తార్ వారి అంత్యక్రియలకు మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సోమవారం హాజరై జనాజా ను మోశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంజుమన్‌కు మార్చురీ బాక్స్, జనాజా సెట్ల వితరణ



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

మంగళగిరి అంజుమన్ కార్యాలయంకు స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ హుస్సేన్ తన తండ్రి షేక్ ఉద్దండ సాహెబ్ జ్ఞాపకార్థం రూ. 1.50 లక్షల విలువైన ఏసి వీఐపీ మార్చురీ బాక్స్, రెండు జనాజా సెట్లు అందజేశారు. అంజుమన్ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ అక్రమ్, అంజుమాన్ అధ్యక్షులు షేక్ అల్తాఫ్, కార్యదర్శి హనీఫ్ షా ఖాదరిలకు మార్చురీ బాక్స్, రెండు జనాజా సెట్లను దాతలు షేక్ హుస్సేన్ ఇంతియాజ్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దాతలు హుస్సేన్ కుటుంబ సభ్యులు ముస్లింలు చనిపోయినప్పుడు ఉపయోగించుకునే మార్చురీ బాక్స్, రెండు జనాజా సెట్లు ఇవ్వడం అభినందనీయమన్నారు. గతంలో రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ స్ఫూర్తితో హుస్సేన్ కుటుంబ సభ్యులు పేదలకు రిక్షా బండ్లు, చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందజేసినట్లు తెలిపారు.



## బాపనయ్య నగర్ వాసులకు జీవో నెంబర్ 30 ను అమలు చేయాలి

### - మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్.

**నరసరావుపేట, మేజర్ న్యూస్:**

పల్నాడు జిల్లా కలెక్టర్ ని బాపనయ్య నగర్ వాసులు గత 20 సంవత్సరాల పైబడి నివాసం ఉంటున్న తమ గృహాలకు పట్టాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ మాట్లాడుతూ సంవత్సరాల తరబడి సెంటు స్థలం లేని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు బాపనయ్య నగర్ ప్రాంతంలో అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాన్ని పరిశుభ్రంగా చేసుకొని గుడిసెలు వేసుకొని ఉంటున్న వారికి ఇంటి పన్నులు వేసి నీటి కుళాయిలు ఇచ్చి వాటికి పన్నులు వేసి మా ద్వారా పనులు కట్టించుకుంటూ మా ప్రాంతంలో మంచి రోడ్లు వేసినారు కానీ నివసించే ఇళ్లకు పట్టాలు కావాలని సంవత్సరాల తరబడి ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు చుట్టూ తిరుగుతున్న పట్టాలు ఇచ్చే విషయంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని నేటి ప్రభుత్వం జీవో నెంబర్ 30 తీసుకువచ్చి ఆక్రమితదారులకు హక్కులు కల్పించాలని ఇచ్చిన జీవో మా ప్రాంత వాసుల కు ఆనందాన్ని కలిగించింది కావున అధికారులు మా ప్రాంతాన్ని పరిశీలించి 1787/2లో నివాసం ఉంటున్న సుమారు 150 కుటుంబాలకు హక్కులు కల్పించే దిశగా



పట్టాలు మంజూరు చేయాలని కలెక్టర్ వారిని కోరగా ఆర్డీవో కి రాస్తూ అర్హులైన పేదలకు పట్టాలు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ఆయనను కలిసిన వారిలో గాడిపర్తి పాపారావు, తోట వెంకటేశ్వరరావు, శాఖమూరి కోటేశ్వరరావు, షేక్ కరీం, షేక్ హుస్సేన్, సామేలు, గుండాల రాజా రమేష్, శ్రీను, మున్నా, సుబ్బారావు, నీలాంబరం తదితరులు ఉన్నారు.

## స్పందన ఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ద్వారా బహుమతులు పంపిణీ




**గుంటూరు సిటీ మేజర్ న్యూస్:**

తన కుమార్తె దివంగత స్పందన జ్ఞాపకం స్పందన ఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ 2020లో స్థాపించి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఫౌండర్ శామ్యూల్ రెడ్డి డైరెక్టర్ అంజిరెడ్డిలు తెలిపారు. స్పందన ఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారి లక్కీ డ్రా కార్యక్రమంలో భాగంగా ఎస్ కన్వర్షన్‌లో సోమవారం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నుండి కలిసికట్టుగా తమ సొంత ఖర్చులతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అడ్వైజర్ ఎస్. హెచ్ కులకర్ణి మాట్లాడుతూ ఈ ఫౌండేషన్ ద్వారా స్కూల్, కళాశాలలో మంచి విద్యను అభ్యసించి మంచి మార్కులతో ఉత్తీర్ణులైన పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఈ ఫౌండేషన్ ద్వారా వారికి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే విద్యార్థుల వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులు తమ మనోధైర్యాన్ని కోల్పోకుండా ఆనందంగా, ఆహ్లాదంగా ఉండాలని ఆలోచనల విధానాలలో మార్పు రావాలని సినీ రంగా కళాకారులతో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గవర్నెన్స్ బాడీ సిహెచ్ ఎస్ఎస్ మూర్తి మాట్లాడుతూ సినీ రంగానికి సంబంధించి కళాకారుడు ప్రదీప్, జబర్దస్త్ కళాకారులతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విద్యార్థులు వారి తల్లిదండ్రులు, డాక్టర్లు, ఇంజనీర్లు, రాజకీయ ప్రముఖులు స్పందన ఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆనందంగా భాగస్వాములుగా పాలుపంచుకుంటూ వారి సహాయ సహకారా లతో ఈ లక్కీ డ్రా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నాగచంద్రిక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అడ్వాన్సడ్ కోర్సుల్లో శిక్షణ కోసం ఒరాకిల్‌తో ఏపీ ప్రభుత్వ కీలక ఒప్పందం

**- మూడేళ్లలో 4లక్షలమందికి ఒరాకిల్ మై లెర్న్ ప్లాట్ ఫాం ద్వారా శిక్షణ**

**- మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఒరాకిల్ - ఎపిఎస్ఎస్డీసి ల ఎంఓయు**



**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి చెందుతున్న ఐటి పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అడ్వాన్స్ టెక్నాలజీస్ లో యువతకు శిక్షణఇచ్చి, వర్క్ ఫోర్స్ ను సిద్ధం చేయడానికి ప్రఖ్యాత సంస్థ ఒరాకిల్ తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో సోమవారం ఆయన నివాసంలో ఒరాకిల్, ఎపిఎస్ఎస్డీసి ప్రతినిధులు ఎంఓయుపై సంతకాలు చేశారు. దీనిద్వారా ఎంపిక చేసిన యువతకు ఒరాకిల్ యూనివర్సిటీ లెర్నింగ్ సబ్ స్క్రిప్షన్ కంటెంట్ ఉచితంగా లభిస్తుంది. మహిళలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల యువతలో ఒరాకిల్ క్లౌడ్ నైపుణ్యాల కోసం చేయూత అందించడమే ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. తొలిఏడాది లక్షమందికి, రెండు, మూడు సంవత్సరాల్లో లక్షన్నర మందికి చొప్పున మొత్తం 4లక్షలమందికి ఒరాకిల్ మై లెర్న్ డిజిటల్ ప్లాట్ ఫాం ద్వారా శిక్షణ ఇస్తారు. ఒరాకిల్ క్లౌడ్ ఎసెన్షియల్స్, ఓసిఐ ఫౌండేషన్స్, ఎఐ ఫౌండేషన్స్, డేటా సైన్స్, క్లౌడ్ సెక్యూరిటీ క్యూరేటెడ్ లెర్నింగ్ పాత్స్ పై శిక్షణా కార్యక్రమాలు ఉంటాయి. అప్ డేటెడ్ వర్షన్స్ లో గుర్తింపు పొందిన సర్టిఫికేషన్ల కోసం లెర్నింగ్ కంటెంట్ ను ఎప్పటికప్పుడు నవీనీకరణ చేసి అభ్యర్థులకు అందిస్తారు. అదనపు మద్దతు, నెట్ వర్కింగ్ కోసం ఒరాకిల్ యూనివర్సిటీ కమ్యూనిటీలో అభ్యర్థులకు యాక్సెస్ కూడా లభిస్తుంది. ఒరాకిల్ ఇన్ హౌస్ బృందం అభివృద్ధి చేసిన ఈ కోర్సులను నేర్చుకోవడానికి అభ్యర్థులు ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. ఒరాకిల్ అందించే ఎస్ డిఐ సేవలను అభ్యర్థులు నమోదు చేసుకోవడానికి స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ప్రత్యేకంగా వెబ్ సైట్ రూపొందిస్తుంది. ఒరాకిల్ నిర్దేశించిన అర్హత ప్రమాణాలకు లోబడి అభ్యర్థులను ఎంపికచేస్తారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎస్ డీసీ ఎండి & సిఇఓ గణేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ దినేష్ కుమార్, ఒరాకిల్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శైలేంద్రకుమార్, సీనియర్ సేల్స్ డైరక్టర్ దేబప్రియ నందన్, వైస్ ప్రెసిడెంట్ (జపాక్ స్కిల్ డెవలప్ మెంట్) తపస్ రాయ్, టెరిటరీ సేల్స్ మేనేజర్ షకీల్ అహమ్మద్ మొహమ్మద్, ప్రిన్సిపాల్ క్లౌడ్ ఆర్చిటెక్ట్ వెంకటశివ నక్కా, కంట్రీ హెడ్ అశ్లేష ఖండేపార్కర్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు రాజేశ్వరస్వామి ఆలయం 8వ

## వార్షిక మహోత్సవం



**యడ్లపాడు, మేజర్ న్యూస్:**

మండల కేంద్రమైన యడ్లపాడు గ్రామంలో భక్తుల నమ్మకానికి నిలయమైన శ్రీ గంగా పార్వతీ సమేత రాజేశ్వరస్వామి వారి దేవస్థానంలో 8వ వార్షికోత్సవ మహోత్సవం నేడు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. మంగళవారం వేకువ జాము నుండే వార్షికోత్సవ వేడుకలు మొదలు అవుతాయని ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. వేడుకల్లో భాగంగా స్వామి వారికి అభిషేకాలు, విశేష అలంకరణ, ప్రత్యేక పూజలు, పలు రకాల ప్రసాద వినియోగం ఉంటాయన్నారు. సాయంత్రం 6 గంటలకు కండ్రిక, యడ్లపాడు, చెంఘీజ్‌ఖాన్‌పేట గ్రామాలకు చెందిన భజన మండలి నుండి 60 మంది హాజరై ఆలయ ప్రాంగణాణ కోలాట ప్రదర్శన ఇవ్వనున్నారు. 7 గంటలకు శివపార్వతుల శాంతి కల్యాణ వేడుకలు శాస్త్రోక్తంగా, పండితుల కోటప్పకొండకు పండితులు కొండకావూరి అప్పయ్యగురువులు, ప్రసాద్‌శర్మ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు జంధ్యాల శ్రీరామచంద్ర మూర్తి ఆధ్వర్యాన అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ పవిత్ర శివ కల్యాణ దర్శనం అనంతరం, రాత్రి 8 గంటలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామివారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దైవ దర్శనంతో పుణ్యం సముపార్జించుకోవాలని కమిటీ సభ్యులు కోరుతున్నారు. గ్రామ ప్రజలు, చుట్టు పక్కల గ్రామాల భక్తులు ఈ మహోత్సవానికి విచ్చేసి స్వామి వారి కృపకు పాత్రులవ్వాలని కోరారు.

## సమ్మర్ కోచింగ్ క్యాంపులో పుస్తక ప్రదర్శన



పెదకాకాని,మేజర్ న్యూస్: పెదకాకాని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహించారు. ఈ సమ్మర్ కోచింగ్ క్యాంపులో పుస్తక ప్రదర్శన, విద్యార్థులచే కథలు, చదివి వినిపించి వారిచే చెప్పించడం, స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు చెప్పించడం, యోగ చేయడం, విద్యార్థులకు స్టోరీలు టెల్లింగ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ హనీ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం షాపుల్లో ఆకస్మితిగా తనిఖీలు చేసిన ఎక్సైజ్ వెంకటేశ్వర్లు




**ఈపూరు, మేజర్ న్యూస్:**

ఈపూర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజు స్టేషన్ పరిధిలో వున్న మద్యం దుకాణాలలో ఆకస్మిక తనిఖీలలో భాగంగా రొంపిచర్ల మండలం, రొంపిచర్ల గ్రామంలోని నీలకంటేశ్వర వైన్స్, త్రికోటేశ్వర వైన్స్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసి, ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మద్యం దుకాణ దారులు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని, లేని యడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని, అలాగే బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరం అని తెలపడం జరిగింది. మరియు ఈపూరు మండలం ఈపూరు గ్రామం లో వున్న వీరాంజనేయ వైన్స్, జనతా వైన్స్ మద్యం దుకాణాలు వద్ద ఆకస్మికంగా డెకొయ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఈపూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజు ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ



**పల్నాడు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్**

ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పల్నాడు జిల్లా ప్రజల నుండి సోమవారం మొత్తం.77 ఫిర్యాదులు అందినట్లు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఫిర్యాదులకు మొదట ప్రాథమిక ఇచ్చి త్వరగా పరిష్కరిస్తామన్నారు. ఈ మేరకు సంబంధిత పోలీస్ అధికారులకు ఫిర్యాదులు పంపి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ నిన్న విన్న ఎస్పీ. నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని ఆదేశించారు.

# సంచార చలివేంద్రాన్ని ప్రారంభించిన డీఎస్పీ కె అరవింద్

గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ :

వాతావరణ పరిస్థితులు మారుతున్న క్రమంలో పెరుగుతున్న ఎండలకు అనుగుణంగా ప్రభుత్వంతోపాటు దాతలు కూడా ముందుకు వచ్చి ధర్మ చదివేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని గుంటూరు వెస్ట్ డిఎస్పీ కే అరవింద్ అభిప్రాయపడ్డారు. హృదయం చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పది ఏడాది నిర్వహించే సంచార ధర్మ చలివేంద్రాన్ని

గుంటూరు వెస్ట్ డీఎస్పీ ప్రారంభించారు. శ్రమకోర్చి రోజు వారి వేతనానికి వెళ్లే హృదయం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జొన్నలగడ్డ రాజమోహన్ గత పది సంవత్సరాలుగా ఈ సంచార చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నారని తెలిసిందన్నారు. ఈ కాలంలో కూడా ఇటువంటి దాతృమూర్తులు ఉండడం గొప్ప విషయమని ఆయన అభివర్ణించారు. శ్రమతోపాటు, కొంత ధనాన్ని వెచ్చించి ఈ సంచార ధర్మ చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నారని, ఇటువంటివారిని పుర ప్రముఖులు, సంఘసంస్కర్తలు, సంఘ సేవకులు వారి వంతు సహాయ సహకారాలు అందించాలని నగరంలో మరిన్ని చోట్ల ధర్మ చదివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎప్పటివలె ఈ సంవత్సరం




కూడా ఈ సంచార ధర్మ చలివేంద్రాన్ని నిర్వహిస్తున్న హృదయం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చొన్నలగడ్డ రాజమోహన్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఘనంగా ఏకే మొబైల్స్ షోరూంను ప్రారంభించిన ఎంఎల్ఏ

**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :**

గుంటూరు బ్రాడీపేట 4/2వ లైన్ మెయిన్ రోడ్ నందు ఏకే మొబైల్స్ షోరూంను గుంటూరు తూర్పు శాసనసభ్యులు మహమ్మద్ నజీర్ అహ్మద్ ప్రారంభించారు. నజీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి అవసరమైన వస్తువుగా మారినటువంటి మొబైల్స్ ఈరోజు మార్కెట్లో అనేక కంపెనీలు తమ ప్రాంచైజీలతోపాటు, షాప్స్ ను ఏర్పాటు చేసుకున్న తరుణంలో తమ సొంత కాళ్లపై నిలబడాలనే స్వయం ఉపాధి ఆలోచనతో ఈరోజు మిత్రులు కాజా, మసూద్ ఇద్దరూ ఏకే మొబైల్స్ పేరుతో బ్రాడీపేట 4వ లైన్లో మొబైల్ షాప్ ను ప్రారంభించారని, ఈ మొబైల్స్ షాప్ లో అన్ని రకాల బ్రాండ్స్ తో అందుబాటు ధరలలో, సరసమైన రేట్లతో ఇచ్చే కార్యక్రమం మొదలు పెట్టారని, వీరికి మొబైల్స్ రంగంలో వ్యాపారం మంచిగా జరిగి దినదినాభివృద్ధి చెందాలని, కస్టమర్స్ కూడా ఈరోజు ఆన్లైన్లో అలవాటు పడి పెద్ద ఎత్తున ఆన్లైన్ షాపింగ్ చేస్తున్న పరిస్థితులలో అందరికీ మనవి చేస్తున్నది, మన గుంటూరు నగరంలో మనకు తెలిసిన వ్యక్తులు మన వ్యాపారాన్ని పెంచుకునే విధంగా ప్రతి ఒక్కరు కూడా వ్యక్తిగతంగా వచ్చి అవసరమైన మొబైల్స్ కొంటె వ్యాపారం పెరుగుతుందనీ తద్వారా గుంటూరు నగరం అభివృద్ధికి దోహద పడినట్లు గా భావించి ప్రతి ఒక్కరూ తప్పకుండా ఏకే మొబైల్స్ షాప్ ను విజిట్ చేసి అభివృద్ధి చేయవలసిందిగా కోరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నగర డిప్యూటీ మేయర్ సజీల, స్థానిక కార్పొరేటర్ ఈచంట ఆచారి మొదలగు వారు పాల్గొన్నారు.

## డాక్టర్ చదలవాడ అడుగుజాడల్లో పారిశుధ్య కార్యక్రమం



**నరసరావుపేట మేజర్ న్యూస్ :-**

ఈ రోజు నరసరావుపేట 4 వ వార్డ్ చేపల మార్కెట్ వద్ద,24వ వార్డు పాత సమితి ఆఫీస్ వద్ద, 20వ వార్డ్ ఎస్ ఎస్ ఎన్ కాలేజ్ రోడ్డులో.10 వ వార్డ్ బస్టాండ్ వద్ద, 34 వ వార్డ్ బరంపేట రంగా బొమ్మ వద్ద,పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా కాలువలు లో పూడిక తీయుట. చెత్త తొలగించుట.రోడ్లు శుభ్రం చేయుట టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టడం జరిగింది. స్వచ్ఛ - నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా పట్టణంలో పలు చోట్ల పారిశుద్ధ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు కాలువ లోని పూడిక తీసి మురుగు నీరు పారేలా చేశారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న గడ్డి,పిచ్చి మొక్కలను తొలగించారు. ఆ ప్రాంతంలోని రోడ్లను పరిశుభ్రం చేశారు. పట్టణంలో ఎవరి వీధి వారే కాలువల పూడిక తీసే లాగా ఎవరి విధి వారే శుభ్రం చేసుకునే లాగా అక్కడ ఉన్న అధికారులు, ప్రజలు. కలిసి శుభ్రం చేసుకోవాలని కోరుకుంటూ ఎమ్మెల్యే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరుకుంటూ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

## రక్తకన్నీరు నాగభూషణం పుస్తక ఆవిష్కరణ



**గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్:**

నాటక రంగం నుండి ఆవిర్భవించిన మహానటుడు నాగభూషణం కళలకు, కళాకారులకు, సమాజానికి చేసిన సేవ నిస్వార్థమైనదని అన్నమయ్య గ్రంథాలయ వ్యవస్థాపకుడు లంకా సూర్యనారాయణ పేర్కొన్నారు. నటుడు చుండి నాగభూషణం గురించి తొలిసారిగా ప్రచురించిన పుస్తకాన్ని సోమవారం నాగభూషణం వర్ధంతి సందర్భంగా సూర్యనారాయణ ఆవిష్కరించారు. గుంటూరు బృందావన్ గార్డెన్స్ అన్నమయ్య గ్రంథాలయంలో జరిగిన 'రక్తకన్నీరు నాగభూషణం' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో లంకా సూర్యనారాయణ మాట్లాడుతూ..పాశ్చాత్య వ్యామోహంలో సనాతన సంప్రదాయాలను తొక్కేసి, స్త్రీ లోలుడైన ఒక వ్యసన పరుడు పశ్చాతాపంతో తన తప్పును తెలుసుకున్న పాత్రలో నాగభూషణం రక్తకన్నీరు నాటకం మరియు చిత్రం ద్వారా అద్భుతమైన నటనను అందించారని కొనియాడారు. కుష్టురోగం వచ్చి, కళ్ళు పోయిన పాత్రలో రక్తకన్నీరులో నాగభూషణం పలికిన సంభాషణ ఉచ్చారణ ప్రేక్షకుల గుండెల్ని పిండేస్తుందన్నారు. కేవలం నాటకాల ద్వారానే ఆయన సమాజ చైతన్యాన్ని తీసుకువచ్చారని ప్రశంసించారు.సెంట్రల్ ఎక్సైజ్ విశ్రాంత సూపరింటెండెంట్ గుమ్మడి సీతారామయ్య చౌదరి మాట్లాడుతూ..ముప్పై ఏళ్ల పాటు రంగస్థలం మీద నాగభూషణం రక్తకన్నీరు నాటకం వెలిగిందని, వేల ప్రదర్శనలు సాగయన్నారు. రక్తకన్నీరు నాటకం పేరును ఇంటి పేరుగా మార్చుకున్న నాగభూషణం, సినిమాల్లో నటిస్తున్నా, నాటక రంగాన్ని మర్చిపోలేదన్నారు. రక్తకన్నీరు ఒక కొత్త చరిత్ర లిఖించిందన్నారు.అందులో ఆయన నటన చిరస్మరణీయమన్నారు. తెలుగు నాటకరంగ పుటలలో రక్తకన్నీరుకు సుస్థిర స్థానం దక్కుతుందన్నారు.జి.ఎస్.టి సూపరింటెండెంట్ మిక్కిలినేని శ్రీనివాస్ మాట్లాడుతూ..నాగభూషణం నటనలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ ప్రజాదరణ పొందారన్నారు. నటుడిగా విభిన్న పాత్రలు చేసిన ఆయనకు అరుదైన ఖ్యాతి దక్కిందన్నారు. విలన్ పాత్ర పోషణలో సొంత శైలి సృష్టించుకొని రాణించారన్నారు. వెటకారం, వ్యంగం, హాస్యం ఆయనలో ఉట్టిపడేవన్నారు. నటన ఆయనకు కొట్టిన పిండి అని, ఏ పాత్రనైనా సునాయాసంగా పోషించగల నటదిగ్గజం అని కీర్తించారు. రజీ పబ్లికేషన్స్ ప్రతినిధి వేగి దుర్గారావు మాట్లాడుతూ.. ఎ.పి లో ఈ పుస్తకం తొలి ప్రతిని లంకా సూర్యనారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించి, విడుదల చేస్తున్నామన్నారు. ఈ పుస్తకాన్ని ఒక అభిమాని ప్రచురించటం విశేషమన్నారు.అన్నమయ్య గ్రంథాలయ పాలకురాలు సుహాసిని మాట్లాడుతూ..తమ గ్రంథాలయంలో మహానటుల అందరి జీవిత చరిత్రలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ పుస్తకాన్ని జర్నలిస్టు ఉదయగిరి ఫయాజ్ రచించారు.

## ప్రకృతి వ్యవసాయం.. ఆరోగ్యకరం

నూజెండ్ల మేజర్ న్యూస్:- ప్రస్తుతం ప్రతి కుటుంబం తాను సంపాదించిన మొత్తంలో అధిక శాతం ఆరోగ్య సంరక్షణకు ఖర్చు చేస్తున్నారని దీనిని అరికట్టేందుకు రైతులకు వరం ప్రకృతి వ్యవసాయం అని వినుకొండ డివిజన్ మాస్టర్ ట్రైనర్ వి.తిరుపతిరావు అన్నారు. మండలంలోని వి.అప్పాపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం ఖరీఫ్ సీజన్ 2025-26 కార్యాచరణ పై గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్ మాట్లాడుతూ ప్రస్తుతం రైతుల అనుసరిస్తున్న వ్యవసాయ విధానం ద్వారా భూమిలో సేంద్రీయ కర్బన శాతం పూర్తిగా తగ్గటం వలన పంట దిగుబడులు ఆశాజనకంగా ఉండటం లేదన్నారు. ప్రతి కుటుంబం క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధుల నుండి రక్షణ పొందాలంటే ప్రకృతి వ్యవసాయంలో పండించిన ఆహార పదార్థాలు తీసుకోవడం వలన వాటి భారాన పడకుండా ఉండడానికి అవకాశం ఉందన్నారు. యూనిట్ ఇంచార్జి శివలక్ష్మి మాట్లాడుతూ ప్రతి మహిళ పెరటి తోటల్లో కూరగాయలు, ఆకుకూరలు సాగును సహజంగా లభించే ఘన, ద్రవ జీవామృతాలు ఉపయోగించి సాగు చేయాలని వివరించారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ విధానంలో భూమిని సారవంతం చేసేందుకు నవధాన్యాల పంటల సాగు విధానాన్ని ఆచరించడం వలన రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి, అధిక దిగుబడులు పొందుటకు అవకాశం ఉందన్నారు. గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేయండి- భూమాతను కాపాడండి, ఘనజీవామృతం ఉండగా- యూరియా, డిఏపి దండగ అంటూ నినాదాలతో ప్రకృతి వ్యవసాయ సాగుపై అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.

## గడ్డివాములో రాజుకున్న అగ్ని

### - స్థానికుల అప్రమత్తతో తప్పిన ప్రమాదం

**యడ్లపాడు, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన యడ్లపాడు గ్రామంలోని మేదర వీధిలో సోమవారం ఉదయం ఒక్కసారిగా మంటలు చెలరేగి కలకలం రేపాయి. మహాలక్ష్మమ్మ చెట్టు సమీపంలో కొండ సాంబయ్యకు చెందిన వరిగడ్డి వాములో ఉదయం 10.30 గంటల సమయంలో అకస్మాత్తుగా పొగలు రావడం గమనించిన స్థానికులు వెంటనే స్పందించారు. సమీపంలోని ఇంటి వద్ద పనులు చేస్తున్న వారు, గమనించి సత్వరమే స్పందించి మోటర్ సాయంతో నీళ్లు కొట్టారు. క్షణాల్లో జెసిబిను అక్కడికి తీసుకువచ్చి వామును పక్కకు నెట్టి మంటల వ్యాప్తిని పెరగకుండా చేశారు. వాముకు అతి దగ్గరలో ఉన్న గేదెలను సకాలంలో కట్లు విప్పి బయటకు పంపించేశారు. స్థానికుల సమయస్ఫూర్తి, ఆత్మస్థైర్యం వల్ల మంటలు మరింత వ్యాపించకముందే ఆర్పివేయడంతో అంతా పెనుప్రమాదాన్ని తప్పించారని ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఈ మంటలు ఆకతాయిల కారణంగా రాచుకున్నవేనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



## ఫార్మకాలోజికల్ మేనజేమేంట్ అఫ్ స్ట్రెస్ పై సెమినార్




**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో ఫార్మకాలేజకాల్ మేనజేమేంట్ అఫ్ స్ట్రెస్ పై సెమినార్ ను ఫార్మకాలజీ విభాగం వారు సోమవారం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. వి. నాగభూషణం తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన విజ్ఞాన్ యూనివర్సిటీ, వడ్లముడి ప్రొఫెసర్ అండ్ హెడ్, డిపార్టుమెంటు అఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ డా. సి. హెచ్. జితేంద్ర స్ట్రెస్ గురించి మాట్లాడుతూ దానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను, ఔషధాల వివరాలను సెమినార్ ద్వారా విద్యార్థులకు తెలియచేశారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిధిని కళాశాల యాజమాన్యం శాలువ, మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జూపూడి రంగరాజు , సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్. మధుసూదన రావు , ఫార్మ. డి. డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మకాలజీ హెచ్.ఒ.డి డాక్టర్ డి. బ్రహ్మ శ్రీనివాస రావు, తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముత్తి మారియమ్మన్ తిరునాళ్లలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** మండలం లోని కంకణాలపల్లి గ్రామం వావిలాల నగర్ లో సోమవారం ముత్తి మారియమ్మన్ అమ్మవారి తిరణాల మహోత్సవంలో స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ తిరుణాల మహోత్సవ కార్యక్రమంలో భక్తులు తమిళ సాంప్రదాయంతో కూడిన త్రిశూలాలు నోటికి గుచ్చుకొని, వివిధ రకాల అమ్మవారి వేషధారణలతో నృత్య ప్రదర్శనలు చేస్తూ,విధులలో తిరుగుతూ, అమ్మవారిని ఊరేగింపుగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో నాయకులు దరువూరి నాగేశ్వరరావు, కోమటినేని శ్రీనివాసరావు, ఇంకా వివిధ హొదాల్లో వున్న జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వప్రకాష్ గురూజీ ఆరాధన..



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :**

పట్టణంలోని శ్రీసనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమ నిర్మాణ, వ్యవస్థాపక ధర్మకర్త మాతాదిపతులు పూజ్య గురుదేవులు చింతాడ స్వప్రకాష్ గురూజీ ఆరాధన సోమవారం ఘనంగా నిర్వహిం చారు. గురూజీ శిష్యులు వంశ పారం పర్య ట్రస్టీ లు భక్తులు గురూజీ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశ్రమ ధర్మకర్త మాతాధిపతులు లలితాంబ మాతాజీ అధ్యర్యంలో వేద పాఠశాల విద్యార్థులు గురుపూజ నిర్వహించారు. మహమంత్రా పుష్పం మంగళహారతి మహానివేదన సమర్పించిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. బుధవారం బ్రహ్మంగారి ఆరాధన సందర్భంగా ఆశ్రమం లో లక్ష మల్లెలార్చన ప్రత్యేక పూజలు జరుగుతాయని లలితాంబ మాతాజీ తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాలుకు భూమి పూజ

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడిలో నూతనంగా నిర్మించనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాలుకు నిప్పాన్ కోయి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ గుర్రం సంపత్ కుమార్, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ సోమవారం స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. సీనియర్ నాయకులు మాదల రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గుర్రం సంపత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో నిప్పాన్ కోయి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, నిర్మాన్ ఆర్గనైజేషన్ సంస్థల సహకారంతో రూ. 50 లక్షల రూపాయలతో కమ్యూనిటీ భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. చదువుకున్న గ్రామానికి ఏదైనా చేయాలన్న ఉద్దేశ్యంతో కమ్యూనిటీ భవనానికి తన వంతు సాయం చేసినట్లు చెప్పారు. అన్నికులాలకు సమప్రాధాన్యం ఇస్తూ వారి సంక్షేమం కోసం మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని చెప్పారు. పెళ్లిల్లు చిన్నచిన్న ఫంక్షన్‌లు జరిగినప్పుడు ఏ సామాజికవర్గం వారు ఇబ్బందిపడకూడదనే ఉద్దేశ్యంతో మంత్రి నారా లోకేష్ అన్ని కులాలకు కన్వె న్షన్ హాళ్లు, కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తున్నట్లు వ్యాఖ్యనించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, నిర్మాన్ ఆర్గనైజేషన్



ప్రతినిధులు యలవర్తి సాయికుమార్, దినేష్ కుమార్, ఫాదర్ గగారిన్, గ్రామ పార్టీ అధ్యక్షులు యాళ్ల శివరామయ్య, కమ్యూనిటీ హాలు నిర్మాణ కమిటీ అధ్యక్షులు దొప్పల కోటేశ్వరరావు, కార్యదర్శి దగ్గుబాటి నెహెమ్యా, సభ్యులు గుడిమెట్ల మరియదాసు, మాజీ సర్పంచులు చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, అన్నే చంద్రశేఖర్, శివాలయం బోర్డు చైర్మన్ మద్దుకూరి రమేష్, కాంట్రాక్టర్ గద్దె హరిష్, లాం విక్టర్ బాబు, గెడ్డం శ్రీనివాసరావు, గుడిమెట్ల వెంకటేష్, జాలాది సందీప్, సానం రఘు, కట్టా దుర్గారావు, గెడ్డం శ్రీను, గుడిమెట్ల యల్లయ్య, బుర్రా ధనరాజ్, అరుణ్ దత్ తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేటలో రైతు శాస్త్రవేత్తల శిక్షణ : డిపిఎం కె. అమలకుమారి




**నరసరావుపేట మేజర్ న్యూస్:**

స్థలం: బృందావన్ మీటింగ్ హాల్, నరసరావుపేట, పల్నాడు జిల్లానరసరావుపేటలో రైతు శాస్త్రవేత్తల శిక్షణ తరగతులు విజయవంతం.నరసరావుపేటలోని బృందావన్ మీటింగ్ హాల్‌లో తేదీ 05/05/2025న రైతు శాస్త్రవేత్తల కోసం నాలుగు సంవత్సరాల శిక్షణ కార్యక్రమంలో భాగంగా సెమిస్టర్ 2 మరియు 4 విద్యార్థులకు తరగతులు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిపిఎం కె. అమలకుమారి రైతు శాస్త్రవేత్తల పొలాలను మరియు వారు అమలుచేస్తున్న వివిధ నమూనాలను క్షుణ్ణంగా సమీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, రైతులు ఎండాకాలంలో పొలాలను బీడుగా ఉంచకుండా ప్రత్యామ్నాయ పంటల సాగు (పీఎం డి స్) చేపట్టాలని సూచించారు. అలాగే, వారి తోటలు మరియు ఇతర పంట పొలాలలో ఎల్-ఆకారపు కట్టలు (ల్ షేప్ బండ్) వేయడం యొక్క ప్రాముఖ్యతను మెంటర్‌లకు మరియు రైతు శాస్త్రవేత్తలకు వివరించారు.ఈ కార్యక్రమంలో టిపిపి కిరణ్మయి, డిపిపి భవాని రాజు, శ్రీనివాస్ మరియు పలువురు మెంటర్‌లు, రైతు శాస్త్రవేత్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## భజరంగ్ దళ్ కార్యకర్త హత్యను నిరశిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

మంగుళూరు మతోన్మాదుల చేతిలో హత్యకు గురైన భజరంగ్ దళ్ కార్యకర్త సుహాస్ శెట్టి ఆత్మకు శాంతి చేకూరాలని మణిద్వీపం ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కిరణ్ జి ఆధ్వర్యంలో సోమవారం మంగళగిరిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణానంద స్వామీజీ, దయానంద స్వామీజీ, మంగళగిరి నియోజకవర్గ బీజేపీ నాయకులు పంచుమర్తి ప్రసాద్, మునగాల నాగేశ్వరరావు, మునగపాటి వెంకటేశ్వరరావు, శివానంద దత్త స్వామి, రామానంద దత్త స్వామి, యోగా గురువు పడమట రాధాకృష్ణ , కొల్లి బాబురావు, అద్దంకి వెంకటేశ్వర్లు, రంగనాయకమ్మ, తమ్మ హర్ష , పోలిశెట్టి సోమశేఖర్, కాటా బత్తుల రాజేంద్రప్రసాద్, ఓబులేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తమా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండండి: డాక్టర్ సింగరాజు సాయి కృష్ణ



సత్తెనపల్లి మేజర్ న్యూస్ : ఆస్తమా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ ఊపిరి తిత్తుల వ్యాధి నిపుణులు డాక్టర్ సింగరాజు సాయి కృష్ణ తెలిపారు. సత్తెనపల్లి పట్టణం, నరసరావుపేట రోడ్లో ఉన్న సాయి కృష్ణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రాంగణంలో ప్రపంచ ఆస్తమా దినోత్సవం పురస్కరించుకొని ప్రముఖ ఊపిరితిత్తుల వ్యాధి నిపుణులు డాక్టర్ సింగరాజు సాయి కృష్ణ పత్రికా సమావేశం నిర్వహించారు. ప్రపంచంలో రోజు, రోజుకీ పెరుగుతున్న వాయు కాలుష్యం ,ఆహార పదార్థాల్లో వాడే రసాయనాలు కారణంగా ఉబ్బసం వ్యాధి రోగులు ప్రపంచ వ్యాప్తి గా దాదాపు 262 మిలియన్ రోగులు ప్రతి సంవత్సరం ఈ వ్యాధి బారిన పడుతున్నారన్నారు. ఈ వ్యాధి వల్ల ప్రపంచంలో సంవత్సరానికి 4.5 లక్షల మంది చనిపోతున్నారు. ఈ వ్యాధి గ్రస్థులు భారతదేశం లో ప్రతి సంవత్సరం సుమారు 3.5 కోట్ల మంది నమోదు అవుతుండగా దాదాపు 2 లక్షల మంది చనిపోతున్నారని చెప్పారు. ఈ వ్యాధి లక్షణాలు శ్వాస తీసుకోవడం ఇబ్బంది, ఛాతి బిగుతుగా అవుట, శ్లేష్మంతో కూడిన దగ్గు, పిల్లి కూతలు, దుమ్ము, ధూళి, పెంపుడు జంతువులు దగ్గరగా ఉండేవాళ్ళు, పొగ త్రాగే వాళ్ళు, ఘాటు వాసనలు, పుప్పడి రేణువులు మొదలగునవి అస్తమా రోగుల లక్షణాలు తీవ్రతను పెంచుతాయి.. కాబట్టి వీటికి దూరంగా ఉంటే లక్షణాలు వీలైనంతవరకు తీవ్ర రూపం దాల్చకుండా ఉంటాయన్నారు. ముందుగా ఆస్తామా రోగుల్లో ఉన్నటువంటి అపోహలను పోగొట్టాలని ముఖ్య ఉద్దేశంతో జినా (జినా) మార్గదర్శకాలను అనుసరించాలని ఇన్హాలర్స్ (పీల్చే గొట్టాలు )అందరికి అందుబాటులో ఉంచాలని సూచించారు. ముఖ్యంగా ఆస్తమా రోగులు వారు వాడే ట్రీట్మెంట్ పట్ల ముందుగా అవగాహన కలిగి ఉండాలని, అలాగే క్రమం తప్పకుండా తరచుగా ఊపిరితిత్తులకు సంబంధించిన వైద్యున్ని సంప్రదించి వారి ట్రీట్మెంట్ లో మార్పులు చేర్పులు చేసుకుంటూ అస్తమా వ్యాధి నివారించుకోవాలని వివరించారు. జన్యుపరంగా, ఎలర్జీ లక్షణాలు స్థూలకాయం ఉన్నవారితో పాటు ,ఎక్కువగా గాలి కాలుష్యం బారిన పడేవారు, దుమ్ము దూళి అధికంగా ఉన్న ప్రదేశం లో నివసించేవారు ఈ వ్యాధి బారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రతి పదిమంది పిల్లల్లో ఒకరు ఆస్తమా బారిన పడటం వ్యాధి తీవ్రతను చాటుతుందన్నారు. ఈ ఆస్తమా వ్యాధి అనేది పూర్తిగా నియంత్రించుకోవచ్చు... ఎప్పుడు అనగా సరైన వైద్యుని సలహా మేరకు వ్యాధి నిర్ధారణలో ఆలస్యం లేకుండా తదనుగుణంగా సరైన మందులు వాడుకోవడం వల్ల ఈ వ్యాధి నుంచి రక్షణ పొంది మన జీవన ప్రమాణశైలిని కాపాడుకోవచ్చునని తెలియజేశారు. ఈ అవగాహనా కార్యక్రమం లో మరొక ప్రముఖ జనరల్ ఫిజిషియన్ డా: సింగరాజు విద్య మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎండ తీవ్రత పెరుగుతుందని వడ దెబ్బ తగలకుండా తీసుకోవాలిసిన జాగ్రత్తలు గురించి వివరించారు.



## పేద కుటుంబాలను ఆదుకోవడం బాధ్యత

### సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.2.26 లక్షల చెక్కు అందించిన ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పేద ప్రజలకు అత్యుత్తమ నాణ్యమైన వైద్యం అందించడం బాధ్యతగా భావిస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరులోని నెహ్రూనగర్ 8వ లైన్ కు చెందిన బట్టు శ్రీరాములు అనే వ్యక్తి అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారు. ఆస్పత్రి ఖర్చులు ఎక్కువ కావడంతో ఆయన అప్పుల పాలై కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. ఇది తెలుసుకున్న ఎమ్మెల్యే నసీర్ బాధితుడు శ్రీరాములు కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ క్రమంలో వైద్య పరీక్షలకు సంబంధించిన పత్రాలు తెప్పించి దరఖాస్తు చేయించారు. బట్టు శ్రీరాముకుకు రూ.2.26 లక్షల చెక్కు మంజూరు కావడంతో సోమవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో నసీర్ చేతులమీదుగా అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సుమారు రెండు కోట్ల రూపాయల వరకు సీఎం రిలీఫ్ ఫండ్ అందించామని తెలిపారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి అండగా నిలిచేందుకు ముందుంటున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బత్తుల శ్రీరాములు మాట్లాడుతూ అనారోగ్యం కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్ కు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. చట్టు కనకారావు, ఏల్చూరి కిరణ్, కోట పిచ్చి రెడ్డి, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందించిన ప్రతి పిటీషన్ క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అధికారులకు సూచించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ , సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, డిఆర్ఓ ఎన్.ఎస్.కే.ఖాజావలి , ఆర్డిఓ శ్రీనివాస రావు ప్రజల నుండి 197 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన పిటీషన్లను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలన్నారు. మరో 24 గంటల్లో 12 పిటీషన్లు గడువు ముగిసి బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్ళే అవకాశం ఉన్నందున సోమవారం సాయంత్రం లోపు పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతగా పరిష్కరించాలన్నారు. శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను జిల్లా సంయుక్త కలెక్టర్ ఎ. భార్గవ్ తేజ సమీక్షించి సూచనలు చేసారు. ఫిర్యాదుల పరిష్కారాన్ని నిర్ణీత గడువు లోపు ఎట్టి పరిస్తితుల్లోను పరిష్కరించాల్సి వుందన్నారు. కోర్టు కేసులకు సంబంధించి సమీక్షిస్తూ గౌరవ కోర్టులకు ఎప్పటికప్పుడు కౌంటర్లు దాఖలు పరచాలన్నారు. ఎలాంటి పరిస్థితుల్లో కూడా కేసు కంటెమ్ట్ వరకు వెళ్ళకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మెడికల్ అండ్ హెల్త్ , పబ్లిక్ హెల్త్ మరియు స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలు పిటీషన్ల పరిష్కారంలో తక్కువ స్థాయి సంతృప్తి కలిగియున్నాయని తెలిపారు. పిటీషన్ల పరిష్కారంలో సమయపాలన పాటిస్తూ, నాణ్యతగా పరిష్కరించినపుడే సంతృప్తి స్థాయి పెరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ జ్యోతిబసు, డీఆర్డిఏ, డ్వామా, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు విజయలక్ష్మీ, శంకర్, ప్రసాద్, డిపిఓ బి.వి.నాగ సాయి కుమార్, డి ఎస్ ఓ కోమలి పద్మ, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ విజయ్ ప్రకాశ్, ఎల్ డి ఎం.మహిపాల్ రెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం : ఎమ్మెల్యే గళ్లా మాధవి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఉన్న మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, వివిధ ప్రాంతాల నుండి వచ్చి హాస్టల్లో ఉండే విద్యార్థినులకు, మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన తనను సంప్రదించవచ్చునని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ప్రజాగ్రివెన్స్ నిర్వహించి,ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం వివిధ డివిజన్ల పార్టీ నేతలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకొని వెళ్ళాలని, డివిజన్లలో సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి, పరిష్కరించాలన్నారు. అదే విధంగా మహిళలకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం అండగా నిలబడుతుందని, ఆదివారం బ్రాడిపేటలోని ఓ హాస్టల్ లో జరిగిన ఘటన తన దృష్టికి వచ్చిన వెంటనే పోలీసు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళానని, ఇటువంటి దుర్మార్గమైన పనులను ప్రభుత్వం ప్రోత్సహించదని, కఠినంగా వ్యవహరిస్తామని, ఇప్పటికే జిల్లా పోలీసులు భద్రతకు సంబంధించి వివిధ అవగాహన కార్యక్రమాలు కల్పిస్తుందన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే మహిళల కోసం సఖి నివాస్ ను ఇప్పటికే ప్రారంభించమని, దీనిని మహిళలు అందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో మహిళలు సంక్షేమానికి,భద్రతకు కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రిక సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి. సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి. సెల్ : 9030880455
జి.హిరణ్మాయి (కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి, జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్. సెల్ : 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి. సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి. సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్. సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు. సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి. సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి. సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి. సెల్ : 9381968453
ఎస్.కె.రఫీ – చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి. సెల్ : 99493352147
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్. సెల్ : 9392231959
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్. సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్. సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్. సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు. సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్. సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్. సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్. సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్. సెల్ : 9849134987
లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్. సెల్ : 800079075
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్. సెల్ : 80191 99991
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్. సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్. సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్. సెల్ : 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్. సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్. సెల్ : 6303775169
సి.హెచ్.ప్రసాద్ – గుంటూరు సిటీ రిపోర్టర్. సెల్ : 8125309319
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్. సెల్ : 8125125239
జి.బాలాజీ – తాడికొండ రిపోర్టర్. సెల్ : 9603424824
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్. సెల్ : 7075942600
తేళ్ల రవీంద్రబాబు – గుంటూరు రిపోర్టర్. సెల్ : 7396234032
డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్. సెల్ : 8309237441

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.